ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తావిభాగం

జాతీయ వార్తలు

తేదీ 25.09.2024 సమయం 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. గత పదేళ్ళలో భారత్ పై ప్రపంచ దేశాల్లో విశ్వాసం గణనీయంగా పెరిగిందని ప్రధాన మంత్రి , బీజేపీ సీనియర్ నేత నరేంద్ర మోది అన్నారు. అవినీతి, బంధుప్రీతి నుంచి బయటపడ్డ భారత్, వేగంగా అభివృద్ధి సాధిస్తోందన్న విషయాన్ని ఇప్పుడు ప్రపంచమంతా నమ్ముతోందని ఆయన చెప్పారు.

2. వక్ఫ్ సవరణ బిల్లును సమీక్షించేందుకు ఏర్పాటు చేసిన పార్లమెంటరీ సంయుక్త కమిటీ పార్లమెంటు శీతాకాల సమావేశాలు అప్పుడు తొలి వారంలోనే తన నివేదిక సమర్పిస్తుందని మైనారిటీ వ్యవహారాల శాఖా మంత్రి కిరణ్ రిజిజు ఆశాభావం వ్యక్తం చేశారు.

3. ఒక వర్గాన్ని ముఖ్యంగా స్త్రీలను బాధించే రీతిలో ఉండే వ్యాఖ్యలు చేయవద్దని సుప్రీం కోర్టు న్యాయమూర్తులకు సూచించింది.

4. హైదరాబాద్ రాష్ట్రపతి నిలయంలో ఈ నెల 28వ తేదీన భారతీయ కళామహోత్సవంను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రారంభిస్తారు.

DAY. PM – SONIPAT

గత పదేళ్ళలో భారత్ పై ప్రపంచ దేశాల్లో విశ్వాసం గణనీయంగా పెరిగిందని ప్రధాన మంత్రి , బీజేపీ సీనియర్ నేత నరేంద్ర మోది అన్నారు. అవినీతి, బంధుప్రీతి నుంచి బయటపడ్డ భారత్, వేగంగా అభివృద్ధి సాధిస్తోందన్న విషయాన్ని ఇప్పుడు ప్రపంచమంతా నమ్ముతోందని ఆయన చెప్పారు. మన దేశం అతి త్వరగా అభివృద్ధి సాధిస్తుందని ప్రపంచ దేశాలు భావిస్తున్నాయన్నారు. ఎన్నో అంతర్జాతీయ కంపెనీలు మన దేశంలో పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి కనబరుస్తున్నాయని మోది తెలిపారు. ఈ కంపెనీలు పెట్టుబడులు పెడితే రైతులు, యువతకు ఎంతగానో ఉపకరిస్తుందని, అందులో హర్యానాకు చెందిన వారు కూడా ఉంటారని ప్రధానమంత్రి ధీమా వ్యక్తం చేశారు. సోనీపట్ జిల్లాలోని గోహానాలో జరిగిన బహిరంగ సభలో మోది ప్రసంగిస్తూ, పరిశ్రమలు, వ్యవసాయ రంగాల్లో అత్యున్నత స్థానం సాధించిన రాష్ట్రాల్లో హర్యానా కూడా చోటు సంపాదించిందని కొనియాడారు. పారిశ్రామికీకరణ వల్ల పేదలు, రైతులు, దళితులకే అధిక లాభాలు కలుగుతాయని ప్రధాన మంత్రి వివరించారు. హర్యానా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు అనేక పారిశ్రామిక నగరాలను ఏర్పాటు చేయనున్నట్లు మోది హామీ ఇచ్చారు. హర్యానా క్రీడాకారులు ఒలింపిక్స్, పారా

ఒలింపిక్స్ లో చక్కటి ఆటతీరు ప్రదర్శించారని మోది కొనియాడారు. 2036 ఒలింపిక్స్ కు భారత్ ఆతిథ్యమిచ్చేలా కృషి చేస్తున్నామన్నారు. హర్యానాలో బీజేపీపై విశ్వాసం క్రమక్రమంగా బలపడుతోందని, కాంగ్రెస్ ఆశలు సన్నగిల్లుతున్నాయని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీ  ఎక్కడ అధికారంలోకి వచ్చినా అక్కడ అవినీతి, బంధుప్రీతిని పెంచి పోషిస్తోందని ఆరోపించారు. కాంగ్రెస్ DNAలోనే రిజర్వేషన్ల పట్ల ద్వేష భావం ఉందని అందుకే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జమ్మూ కాశ్మీర్ శాసనసభ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరుగుతున్నాయన్న ప్రధాన మంత్రి, ప్రజాస్వామ్య పండుగలో పెద్ద సంఖ్యలో పాల్గొంటున్నందుకు కాశ్మీర్ యువతకు అభినందనలు తెలిపారు.

Haryana_Gadkari

మరోవైపు కేంద్ర మంత్రి నితిన్ గడ్కారీ కూడా హర్యానాలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కురుక్షేత్రలో జరిగిన బహిరంగ సభలో ప్రసంగించిన ఆయన, అభివృద్ధికి  ఓటు వేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇథనాల్ ప్లాంట్ల ఏర్పాటును ప్రస్తావిస్తూ, బీజేపీ ప్రభుత్వం రైతులను ఆహార ఉత్పత్తిదారులుగానే కాకుండా, జీవ ఇంధన ఉత్పత్తిదారులుగా కూడా తయారు చేయాలని భావిస్తోందన్నారు. ఇక ఇండియన్ నేషనల్ లోక్ నేతలు దళ్ జింద్ జిల్లాలోని జులానాలో ర్యాలీ నిర్వహించారు. అలాగే బహుజన్ సమాజ్ పార్టీ అధినేత్రి మాయావతి, శిరోమణి అకాలీ దళ్ అధినేత సుఖ్ బీర్ బాదల్ కూడా బహిరంగ

సభల్లో పాల్గొంటారు. ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ నేత అరవింద్ కేజ్రీవాల్ కూడా మేహామ్ లో జరిగే బహిరంగ సభలో ప్రసంగిస్తారు.

RIJIJU-100 DAYS

వక్ఫ్ సవరణ బిల్లును సమీక్షించేందుకు ఏర్పాటు చేసిన పార్లమెంటరీ సంయుక్త కమిటీ వచ్చే పార్లమెంటు శీతాకాల సమావేశాలు ప్రారంభమయ్యే తొలి వారంలోనే తన నివేదిక సమర్పిస్తుందని మైనారిటీ వ్యవహారాల శాఖా మంత్రి కిరణ్ రిజిజు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ మేరకు కమిటీకి ఇంతవరకు కోటికి పైగా సలహాలు, సూచనలు అందాయని ఆయన తెలిపారు. నరేంద్ర  మోది ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో మైనారిటీ వ్యవహారాల శాఖ సాధించిన పురోగతిని ఆయన మీడియాకి వివరించారు.   తమ ప్రభుత్వం అన్ని వర్గాల వారి నుంచి అభిప్రాయాలు సేకరిస్తోందని, ఇది ప్రజాస్వామ్యానికి మంచి పరిణామమని రిజిజు అన్నారు. తమ ప్రభుత్వం మైనారిటీల సంక్షేమానికి అన్ని చర్యలూ తీసుకుంటోందని, వారికి సురక్షిత వాతావరణాన్ని, మెరుగైన అవకాశాలను కల్పిస్తోందని చెప్పారు. గత వంద రోజుల్లో తమ మంత్రిత్వ శాఖ ఢిల్లీలో లోక్ సమ్వర్ధన్ పర్వ్ నిర్వహించి మైనారిటీ హస్త కళాకారులకు ప్రోత్సాహం అందించిందని రిజిజు తెలిపారు.   ఎస్ ఎస్ డి

SC JUDGES:

న్యాయమూర్తులు చేసే ఒక సమాజం గురించి చేసే వ్యాఖ్యానాలకు తప్పుడు అర్థాలను  ఆపాదించే ప్రమాదం ఉందని , కనుక జాగర్తగా ఉండాలని సుప్రీంకోర్టు హెచ్చరించింది. కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి ఒక విచారణ సమయంలో చేసిన వివాదాస్పద వ్యాఖ్యలు వైరల్ కావడం పై దాఖలైన సుమోటో కేసుకు సంబంధించి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్, న్యాయమూర్తులు  సంజీవ్ కన్నా, బిఆర్ గవాయి, సూర్యకాంత్, రుషికేష్ రాయల్ తో కూడిన ధర్మాసనం విచారణ జరుపుతూ హెచ్చరిక చేసింది. న్యాయమూర్తుల విచారణ సమయంలో ముఖ్యంగా ఈ ఎలక్ట్రానిక్ మీడియా యుగంలో సంయమనం పాటించాలని కోరారు. ఒక లింగం, ఒక సమాజానికి వ్యతిరేకంగా న్యాయమూర్తి చేసిన వ్యాఖ్యలను కోర్టు వ్యతిరేకించిందని పేర్కొన్నారు.

NSD

REV AIIMS-FOUNDATION DAY

గత పదేళ్ళలో దేశ ఆరోగ్య రంగం గణనీయమైన ప్రగతిని సాధించిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రి ప్రతాప్ రావ్ జాధవ్ వెల్లడించారు. ఢిల్లీలో జరిగిన ఆల్ ఇండియా ఇన్ స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెన్స్ AIIMS  69వ వ్యవస్థాపక దినోత్సవాల్లో ఆయన పాల్గొన్నారు. ప్రతి జిల్లాలోను మెడికల్ కాలేజీలు ప్రారంభించి, మెడికల్ సీట్ల సంఖ్యను పెంచేందుకు తమ ప్రభుత్వం చర్యలు తీసుకుందని ఆయన చెప్పారు. ప్రజలకు తక్కువ ధరల్లోనే వైద్య, ఆరోగ్య సేవలు అందించేందుకు ప్రభుత్వం పటిష్టమైన మౌలిక సదుపాయాల వ్యవస్థను

ఏర్పాటు చేసిందని ప్రతాప్ తెలిపారు. ప్రజా సేవ కోసం ఎయిమ్స్ చేసిన కృషిని ఆయన కొనియాడారు.

REV: J&K VOTER TURNOUT

జమ్మూ కాశ్మీర్ శాససన సభ ఎన్నికల్లో రెండో విడత పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. సాయంత్రం ఐదు గంటల వరకు 54 శాతం ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించకున్నారు. ఆరు జిల్లాల్లో విస్తరించిన 26 అసెంబ్లీ స్థానాల్లోని 3502 పోలింగ్ స్టేషన్లలో ఈ ఉదయం ఏడు గంటలకు పటిష్టతమైన భద్రత నడుమ ఓటింగ్ ప్రారంభమైంది. రియాసీ, రాజోరీ, పూంచ్, జమ్మూ శ్రీనగర్, బుద్గామ్, గండర్ బేల్ జిల్లాల్లో ఈరోజు ఎన్నికలు జరిగాయి. మొత్తం 25.78 లక్షల ఓటర్లు 239 అభ్యర్థుల భవితవ్యాన్ని తేల్చనున్నారు.

PM - MAHARASHTRA

ప్రధానమంత్రి నరేంద్ర మోది రేపు మహారాష్ట్రలోని పుణెలో పర్యటిస్తారు. 22 వేల 600 కోట్ల రూపాయలతో నిర్మించిన, నిర్మించ తలపెట్టిన వేర్వేరు ప్రాజెక్టులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేస్తారు. పుణె జిల్లా కోర్టు నుంచి స్వర్గాతే వరకు నడిచే మెట్రో ట్రైన్ సర్వీసును జెండా ఊపి ఆయన ప్రారంభిస్తారు. సూపర్ కంప్యూటింగ్ టెక్నాలజీ రంగంలో భారత్ ను స్వయం సమృద్ధం చేస్తానన్న

ప్రతిజ్నలో భాగంగా మోది, మూడు పరమ్ రుద్ర సూపర్ కంప్యూటర్లను జాతికి అంకితం చేస్తారు. జాతీయ సూపర్ కంప్యూటింగ్ మిషన్ కింద 130 కోట్ల రూపాయల వ్యయంతో స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ఈ కంప్యూటర్లను నిర్మించారు. శాస్త్రీయ పరిశోధనకు సహకరించే ఈ సూపర్ కంప్యూటర్లను పుణె, ఢిల్లీ, కోల్ కతాల్లో ఏర్పాటు చేశారు. వాతావరణ పరిశోధనకు ఉపయోగపడేలా, 850 కోట్ల రూపాయలతో ఏర్పాటు చేసిన అత్యాధునిక కంప్యూటింగ్ వ్యవస్థను కూడా ప్రధానమంత్రి రేపు ప్రారంభిస్తారు.

VP- UPITS

ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్ కడ్ ఈరోజు ఉత్తరప్రదేశ్ లోని గ్రేటర్ నోయిడాలో యూపీ అంతర్జాతీయ వాణిజ్య ప్రదర్శన UPITSని ప్రారంభించారు. యూపీలో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధిని ఆయన ప్రశంసించారు. కేంద్ర సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల మంత్రి జితన్ రామ్ మాంఝీ, ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వియెత్నాం భాగస్వామ్యంలో ఐదు రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమంలో 2,500 స్వదేశీ హస్త

కళాకారులు, 70 దేశాలకు చెందిన 350 మంది ప్రదర్శనకారులు పాల్గొంటున్నారు.

KALA MAHOTSAM:

హైదరాబాద్ రాష్ట్రపతి నిలయంలో ఈ నెల 28వ తేదీన భారతీయ కళామహోత్సవంను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రారంభిస్తారు. అస్సాం, అరుణాచల్ ప్రదేశ్, మణిపూర్, మేఘాయ, మిజోరం, నాగాలాండ్, సిక్కిం, త్రిపుర ఈ ఎనిమిది ఈశాన్య రాష్ట్రాలపై ఈ మహోత్సవం ప్రధానంగా దృష్టి సారిస్తోంది. ఈశాన్య రాష్ట్రాల వైవిధ్య భరిత కళారూపాలను బొల్లారం రాష్ట్రపతి నిలయంలో ప్రదర్శిస్తారనీ, రాష్ట్రపతి భవన్ ఓఎస్డి స్వాతి సాహీ ఈరోజు హైదరాబాద్ లో మీడియాకు తెలిపారు. విభిన్న సాంస్కృతిక కళారూపాల మేళవింపుతో ఈ కళామహోత్సవం జరుగుతుందని స్వాతి తెలిపారు. ఈశాన్య రాష్ట్రాల చేనేత హస్తకళ అభివృద్ధి సంస్థ

మేనేజింగ్ డైరెక్టర్ బ్రిగెడియర్ ఆర్ కె సింగ్  ఆకాశ వాణితో మాట్లాడుతూ... నాలుగు వందల మంది కళాకారులు ఈ మహోత్సవంలో పాల్గొంటారని అన్నారు.  కాగా.. రాష్ట్రపతి నిలయం మేనేజర్ రజినీ మాట్లాడుతూ.. బొల్లారం రాష్ట్రపతి నిలయానికి హైదరాబాద్ లోని  వివిధ ప్రాంతాలనుంచి బస్సులు నడుపుతున్నట్లు చెప్పారు. MSL